

# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

గురువారం | 28 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8


## సింగరేణిలో మోగిన ఎన్నికల నగారా...

షెడ్యూల్ విడుదల

6 లో





ఘనంగా గణేష్ నిమజ్జనం

కన్నులపండువగా శోభాయాత్ర

అశేష భక్తజనం మధ్య గంగమ్మ ఒడికి చేరిన గౌరీ పుత్రుడు

# వెళ్లిరా గణపయ్యా... మళ్లీ రావయ్యా...





కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 27 (మనం న్యూస్)ః వినాయక చవితి నుంచి నవ రాత్రుల పాటు అశేష భక్త జన నీరాజనాలందుకున్న మహా గణపతి బుధవారం నిమజ్జనానికి తరలి వెళ్లాడు. వేలాది మంది భక్తుల కీర్తనలు, మేళ తాళాల మధ్యన విశేష పూజలందుకుంటూ.. గౌరీ పుత్రుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. మొట్ట మొదటి పూజలందుకునే గణనాథునికి భక్త జనులు కన్నుల పండువగా శోభాయాత్రను నిర్వహించి, ఘనంగా వీడ్కోలు పలికారు. గణనాథుని నిమజ్జనోత్సవ కార్యక్రమం ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా శోభాయమానంగా నిర్వహించారు. భారీ ఎత్తున ప్రతిష్టించిన లంబోధరుని విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువుల్లో నిమజ్జనం జరిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన శోభాయాత్ర, నిమజ్జనోత్సవ కార్యక్రమాల్లో మంత్రి గంగుల కమలాకర్, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కలెక్టర్ బి.గోపి, సిపి సుబ్బారాయుడు, స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు, నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్, తదితర హిందూ సంఘాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టవర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వరసగా తరలివస్తోన్న గణనాథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరున్ని తరలిస్తోన్న రథాల ముందు వివిధ వేషధారణలతో తరలివచ్చిన భక్తుల నృత్యాలు, భక్తి గీతాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో టవర్ సర్కిల్ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వివిధ రూపాల్లో తరలివెళుతున్న గణపతులను దర్శించుకునేందుకు నగరంతో

మిగతా 2లో..




పేద ప్రజల సంక్షేమమే

# కెసిఆర్ ప్రధాన ధ్యేయం

- అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా బిఆర్ఎస్ పాలన : మంత్రి కెటిఆర్
- గంభీరావుపేటలో డబుల్ బెడ్ రూంలను ప్రారంభించిన మంత్రి
- 378 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ

2 లో

# కెసిఆర్ లేకుంటే.. నీకున్న అర్హతేంటి..?



- మోడీ, కిషన్‌రెడ్డిలు తండ్రి పేరుతో రాజకీయాల్లోకి రాలేదు...
- తెలంగాణకు ఎవరేం ఇచ్చారో తేల్చుకుందామా..?
- భాగ్యలక్ష్మీ వద్ద బహిరంగ చర్చకు సిద్ధమా?
- అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టడమే రాజకీయమా..?
- డిపిఆర్ కూడా సమర్పించని పాలమూరుకు జాతీయ హోదా ఎలా సాధ్యం?
- టిఆర్ఎస్ కోసం ఇంటిని త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీని అవమానించిన మూర్ఖుడు కెసిఆర్

: కెటిఆర్ పై బండి సంజయ్ ఫైర్

2 లో

## పేద ప్రజల సంక్షేమమే

# కెసిఆర్ ప్రధాన ధ్యేయం



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): రాష్ట్రంలోని నిరుపేద వర్గాల ప్రజల సంక్షేమమే కెసిఆర్ ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని మున్సిపల్, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు స్పష్టం చేశారు. తెలంగాణలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి ధ్యేయంగా బిఆర్ఎస్ పాలన సాగుతోందన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూంలను ప్రారంభించిన ఆయన, 378 మంది లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కెటిఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలందరికీ విడతల వారీగా డబుల్ బెడ్ రూంలు అందిస్తామని హామీనిచ్చారు. జిల్లాలోని 640 గుడిసెలు, 432 రేకుల షెడ్లు, 907 శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న మొత్తం 1967 మంది కుటుంబాలకు ప్రథమ ప్రాధాన్యతగా గృహలక్ష్మి కింద ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తొమ్మిదేళ్ళ తమ పాలనలో గంభీరావుపేట మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. 13.5 కోట్లతో లింగన్న పేట - గంభీరావుపేట మధ్య శంకుస్థాపన చేసిన హై లెవెల్ వంతెన పనులు వచ్చే వర్షాకాలంలోగా పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. నర్మాల వద్ద మరో రెండు హై లెవెల్ వంతెనలను నిర్మించనున్నట్లు తెలిపారు. గతంలో మున్సిపాలిటీ గా ఉన్న గంభీరావుపేటను తిరిగి మున్సిపాలిటీ గా చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయితీ కార్యాలయంల వద్ద మూడు కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన మార్కెట్ ను, మరో మూడు కోట్ల రూపాయలతో లక్ష్మిపూర్ రోడ్డును నిర్మించనున్నట్లు ప్రకటించారు. కెసిఆర్ పాలనలో విద్య, వైద్య రంగాలు విశేష అభివృద్ధి సాధించి పరుగులు పెడుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణా లతో ఆంగ్ల మాధ్యమంతో బోధన అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడుతుంటే, తన గుండె గర్వంతో ఉప్పొంగుతుందని కెటిఆర్ పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వైద్య రంగాన్ని అన్ని స్థాయిల్లో అభివృద్ధి పరిచామని, స్వాతంత్ర్య కాలం నుంచి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం అందించని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చిందన్నారు.

ఎన్నడూ ఊహించని విధంగా ఆస్పత్రులను అభివృద్ధి పరిచి, అన్ని రకాల వైద్య సేవలు, రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తూ, దేశంలోనే తెలంగాణ ప్రత్యేకత సాధించిందని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో చెరువులు ఎడారులను తలపించేవని, ఇప్పుడు ఏ చెరువు చూసినా నిండు కుండలా తొణికిసలాడుతుందని పేర్కొన్నారు. చుక్క నీటికి కరవై గత పాలకుల వద్దకు వెళ్లి, కనీసం తాగునీటినైనా అందించాలని అనేక సార్లు ప్రజలు మొరపెట్టుకుంటే, అప్పటి పాలకులు శిలాఫలకాలు వేసి చేతులు దులుపుకున్నారని కెటిఆర్ విమర్శించారు. ఇప్పటి బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ నేతృత్వంలో తాగునీరే కాకుండా, సాగునీటికి కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి ఇంటికి, ప్రతి ఎకరాకు తాగు, సాగునీరు అందిస్తున్నామని చెప్పడానికి గర్వపడుతున్నానన్నారు. రైతు బంధు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు, ఎవరూ ఊహించని విధంగా దివ్యాంగులకు ఫించన్ సౌకర్యం, రైతు రుణ మాఫీ, కళ్యాణ లక్ష్మి లాంటి పథకాలను ఎన్నో అమలు చేస్తూ, దేశ వ్యాప్తంగా తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని కొనియాడారు.

# కెసిఆర్ లేకుంటే.. నీకున్న అర్హతేంటి..?

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): నీ తండ్రి కెసిఆర్ లేకుంటే.. నీకున్న అర్హతేంటి..? మోదీ, కిషన్ రెడ్డి నీ లెక్క అయ్య పేర్లు చెప్పుకుని రాజకీయాల్లోకి రాలేదు.. పదవులు సంపాదించలేదు? తెలంగాణ ఉద్యమాన్ని అడుగడుగునా అవమానించిన మూర్ఖుడివి నువ్వు.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణకు ఎందుకు రాకూడదు? కేంద్రం తొమ్మిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం తొమ్మిది లక్షల కోట్ల రూపాయలిచ్చింది... మరి మీ ప్రభుత్వం ఏం చేసింది..? కనీసం ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చలేని దుస్థితి మీది... అంతెందుకు? తెలంగాణకు ఎవరేం చేశారో బహిరంగ చర్చకు సిద్ధమా? డేట్, టైం ఫిక్స్ చేయండి... పాతబస్తీ భాగ్యలక్ష్మి అమ్మవారి వద్దకు కిషన్ రెడ్డిని ఒప్పించి తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటా... నువ్వో లేక మీ అయ్యో బహిరంగ చర్చకు సిద్ధమా? ఇదే ఎన్నికల రెఫరెండంగా తీసుకుందాం... నిజంగా కేసీఆర్ కొడుకువే అయితే... నీలో తెలంగాణ రక్తమే ప్రవహిస్తే నా సవాల్ ను స్వీకరించాలి'' అంటూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్ మంత్రి కేటీఆర్ కు సవాల్ విసిరారు. ప్రధానిని విమర్శించే కనీస అర్హత కెసిఆర్‌కు గానీ, ఆయన కొడుకుకు గానీ లేదని మండిపడ్డారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని బుధవారం కరీంనగర్ లోని కోతిరాంపూర్ చౌరస్తా వద్దనున్న లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బాపూజీ సేవలను స్మరించుకున్నారు. అదే సమయంలో కేసీఆర్, కేటీఆర్ లపై నిప్పులు చెరిగారు. క్రిష్ణా నది ద్వారా తెలంగాణకు 575 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉంటే, అప్పటి ఎపి ముఖ్యమంత్రితో కుమ్మక్కై 299 టీఎంసీలకు అంగీకరిస్తూ సంతకం చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. దాన్ని నిరూపించేందుకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సంబంధించి డిపిఆర్ సమర్పించకుండానే జాతీయ హోదా ఇవ్వడం ఎలా సాధ్యం? మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో అనుమతి లేకుండా ఇల్లు కట్టుకుంటే పర్మిషన్ ఇవ్వరు.. అట్లాంటిది పాలమూరు ప్రాజెక్టు కోసం డీపీఆర్ ఇవ్వకుండా జాతీయ హోదా ఎట్లా సాధ్యమని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు కు మొన్న ఒక్క మోటార్ ప్రారంభించి 10 లక్షల ఎకరాలకు నీళ్లిస్తారని కెసిఆర్ ప్రకటించడం పూర్తి హాస్యాస్పదంగా ఉందన్నారు.తెలంగాణ ఉద్యమ పతాక... సహకారోద్యమ నేత.... నిజాం వ్యతిరేక ఉద్యమ నేత... తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ....నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేసిన నాయకుడని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ టోపీ పెట్టుకుని 'సిటిజన్ ప్రొటెక్షన్ కమిటీ' పేరుతో పౌర హక్కుల కోసం పోరాడి అనేక సార్లు జైలుకు వెళ్లిన యోధుడు నిజాం రాజును అంతమొందిస్తే తప్ప హైదరాబాద్ సంస్థాన ప్రజలకు విముక్తి లేదని భావించిన బాపూజీ మీర్ ఉస్మాన్ అలీఖ్వా బాంబు దాడికి వ్యూహం రచించి అమలు చేసిన వ్యూహకర్త బాపూజీ అని కొనియాడారు. తెలుగు నేలపై సైకిల్ యాత్ర, పాదయాత్రలకు శ్రీకారం చుట్టిన మొట్ట మొదటి వ్యక్తి అయిన కొండా లక్ష్మణ్ బాపూజీయే ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూడిన నాయకుడు ఆయన అన్నారు.

'తెలంగాణ పీపుల్స్ పార్టీ' స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటిన బాపూజీ నివాసమైన 'జలదృశ్యం' లోనే టిఆర్ఎస్ పురుడు పోసుకుందని, ఆ పార్టీ కోసం ఇంటిని సైతం త్యాగం చేసిన మహనీయులు బాపూజీని అవమానించి మూర్ఖుడు కెసిఆర్ అని సంజయ్ విమర్శించారు. అన్నం పెట్టిన చేతులకే సున్నం పెట్టే కేసీఆర్ చెరలో తెలంగాణ తల్లి బందీగా మారిందని వ్యాఖ్యానించారు. ఆనాడు టీఆర్ఎస్ కు పురుడు పోసిన కొండా లక్ష్మణ్ బాపూజీని అవసరానికి వాడుకుని వదిలేసిన దుర్మార్గుడు కెసిఆర్ అని ఆరోపించారు. ఏనాడు బాపూజీ జయంతి, వర్ధంతులకు హాజరుకాని కెసిఆర్, ఎన్నికలొస్తున్నయని తెలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారంటే ఎంతటి అవకాశవాదో ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీపట్ల నిజంగా ప్రేమ ఉంటే 9 ఏళ్లపాటు ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించలేదో కేసీఆర్ సమాధానం చెప్పాలని, తప్పు చేసినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



## వెళ్లిరా గణపయ్యా..

# మళ్లీ రావయ్యా...



మొదటి పేజీ తరువాయి..

పాటు చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో రావడంతో ఈ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. శోభాయాత్ర, నిమజ్జనోత్సవ కార్య క్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా పోలీసు యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. నిమజ్జన కార్యక్రమం జరిగే ప్రాంతాలైన మానకొండూరు, కొత్తపల్లి చెరువు, చింతకుంట కెనాల్ వద్ద నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. చెరువులు, కెనాల్ వద్ద ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు.







# రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపు

### బిఎమ్మెస్ జాతీయ బొగ్గు గనుల ఇంచార్జి లక్ష్మారెడ్డి



మంచిర్యాల, సెప్టెంబర్ 27 (మనం న్యూస్ ): రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెరుగుదలకు మొదటి అడుగు పడిందని బిఎ మ్మెస్ జాతీయ బొగ్గు గనుల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మా రెడ్డి తెలిపారు. బుధవారం ఢిల్లీలో జరిగిన కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ బోర్డు సమావేశంలో కనీస పెన్షన్ ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌లో అమలు చేస్తున్న విధంగా వెయ్యి రూపాయలు పెంచాలని నిర్ణయం జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయం వల్ల బొగ్గు గని కార్మికుల ఎనిమిదవ వేతన ఒప్పందం వరకు రిటైర్డ్ అయ్యి ఉండి తక్కువ పెన్షన్ పొందుతున్న మాజీ కార్మికులకు లాభం చేకూరనుందని పేర్కొన్నారు. వెయ్యి కంటే ఎక్కువ పెన్షన్ ఇవ్వాలని బిఎంఎస్ కోరిందని కానీ మొత్తం పెన్షన్ ఫండ్ పథకం ప్రస్తుతం నష్టాల్లో ఉన్నందున ప్రస్తుతం వెయ్యి వరకే పెంచి చూద్దామని బోర్డు చైర్మన్ తెలిపారన్నారు . పెరిగిన వెయ్యి రూపాయల పెన్షన్ ఏ తేదీ నుంచి అమలు చేయాలనేది త్వరలో నిర్ణయించనున్నట్లు తెలిపారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం



సుల్తానాబాద్,సెప్టెంబర్ 27 మనం న్యూస్ ః సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో వినాయకుడి విగ్రహ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో తొమ్మిదిరోజుల పాటు గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,బుధవారం పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపాల్ కృష్ణప్రియ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలో విఘ్నేశ్వరుడిని ట్రాక్టర్‌పై ప్రత్యేకంగా అలంకరించి మేళ తాళాలతో విద్యార్థులు,ఉపాధ్యాయులు నృత్యాలతో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.సమీప పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కనుకులలో ఘనంగా గణేష్ నిమర్జనం వేడుకలు



సుల్తానాబాద్,సెప్టెంబర్ 27 మనం న్యూస్ ః సుల్తానాబాద్ మండల కనుకుల గ్రామంలో గణేష్ నిమజ్జనంలో భాగంగా మండల ఎక్స్ ఎంపిపి పాల రామారావును ఘనంగా సన్మానించిన కనుకుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కసిరెడ్డి అనిల్‌రెడ్డి, సుల్తానాబాద్ మండల కనుకుల గ్రామంలో హనుమాన్ టెంపుల్ వద్ద గణపతి విగ్రహ దాత కసిరెడ్డి అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనుకుల గ్రామస్థులు గణేష్ నిమర్జనం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిసి వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి,పురోహితుడు వాసు అయ్యాగారు,రామునిపల్లి ఉపసర్పంచ్ రామంచంద్రరెడ్డి,గరిగంటి కుమార్‌బాబు,కనుకుల గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని మంగళహారతులు గణనాథునికి సమర్పించారు.

# ఇటుకల మాటున గంజాయి తరలిస్తున్న వ్యక్తుల అరెస్టు

### రూ.93లక్షల గంజాయి స్వాధీనం

### రామగుండం సిపి రెమా రాజేశ్వరి

నస్పూర్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్)ః సిమెంట్ ఇటుకల చాటున గంజాయి తరలిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు రామగుండం సిపి రెమా రాజేశ్వరి తెలిపారు. బుధవారం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రం, మల్కాన్ గిరి జిల్లా, చితాపరి గ్రామానికి చెందిన చిత్రాసేన్ క్రిసాని, జగబందు క్రిసాని అనే అన్నదమ్ములు ఒడిశా నుండి మహారాష్ట్రకు గంజాయి తరలించే వారని పేర్కొన్నారు. ఈ నెల 22న రవాణా చేస్తున్న క్రమంలో రాత్రి జీఎం ఆఫీసు దగ్గర నేషనల్ హైవే పక్కన టైరు పంక్చర్ కావడంతో ట్రాక్టర్ ను అక్కడే





వదిలి వెళ్లినట్లు తెలిపారు. 23న పెట్రోలింగ్ చేస్తున్న శ్రీరాంపూర్ ఎస్ఐ ట్రాక్టర్ వద్ద ఎవరు లేకపోవడంతో సిబ్బందితో పోలీస్ స్టేషన్ కు తరలించారని ట్రాక్టర్ కోసం ఎవరు రాకపోవడంతో అనుమానంతో 25న తనిఖీ చేయగా సిమెంట్ ఇటుకల కింద టేపు చుట్టి ఉంచిన 93 (465కిలోలు) గంజాయి ప్యాకెట్లు కనిపించాయని తెలిపారు. అనంతరం గెజిటెడ్ ఆఫీసర్ సమక్షంలో పంచనామా నిర్వహించామన్నారు. గంజాయి విలువ 93లక్షలు ఉంటుందని తెలిపారు. ఒడిశా నుండి మహారాష్ట్రకు తెలంగాణ మీదుగా రవాణా చేస్తున్నారని, గంజాయి అక్రమా రవాణాలో ముఖ్యులు ఈశ్వర్, గురులను త్వరలోనే పట్టకుంటామని తెలిపారు. నిందుతులను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీస్ ఆఫీసర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్, జైపూర్ ఏసిపి మోహన్, శ్రీరాంపూర్ సిఐ రమేష్ బాబు, ఎస్ఐ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

సుల్తానాబాద్,సెప్టెంబర్ 27 మనం న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన తొలి ఉద్యమ కెరటం,ఆచర్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని పద్మశాలి సేవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేష్,ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్ అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ 107 వ జయంతిని పురస్కరించుకుని బుధవారం సుల్తానాబాద్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండా మురళి ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండల కేంద్రంలో పూసాల రోడ్డు వద్ద కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పలువురు పద్మశాలి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం నిర్విరామ కృషి చేసి మంత్రి పదవిని సైతం వదిలేసి,రాష్ట్ర సాధనే లక్ష్యంగా ముందుకు సాగారని,మలిదళ ఉద్యమంలో జల దృశ్యంలో ఉన్న తన ఆస్తులను సైతం రాష్ట్ర సాధన కోసం అందించిన మహోన్నత వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వలస నీలయ్య, యువత రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెగడ చందు,జిల్లా అధ్యక్షులు మెరుగు యాదగిరి,పోపా జిల్లా ప్రధాన కార్యదర్శి సామల రాజేంద్రప్రసాద్,పద్మశాలి సంఘం నాయకులు సామల హరికృష్ణ,తుమ్మ శంకరయ్య, కొండ సత్తయ్య,



తుమ్మ రాములు,సుంక చంద్రయ్య,ఎలిగేటి రమేష్,కామని వెంకటరమణ ,దూడం ఆంజనేయులు,సురేష్,రమణ,సుంక మహేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కొనసాగుతోన్న ఆశ వర్కర్ల ఆందోళన



### అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన

సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్)ః తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్లు నిర్వహిస్తోన్న సమ్మె బుధవారం మూడోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం పైన ప్రమాణం చేసి పదవులు నిర్వహిస్తోన్న పాలకుల కళ్లు తెరిపించాలని కోరుతూ సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఆశావర్కర్లు నిర్వహిస్తోన్న సమ్మెకు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు, నాయకులు పత్తిపాక సురేష్ , మిట్టపెల్లి రాజమల్లు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల సంఘం నాయకులు జయశీల , భాగ్యలక్ష్మి , కస్తూరి , లావణ్య , గాయత్రి , శాంత , లత , హెప్సి , రుచిత , స్వప్న , లక్ష్మి , వనిత , పద్మ , రజిత , పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# కార్మికులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత

సుల్తానాబాద్,సెప్టెంబర్ 27 మనం న్యూస్ : మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వ హించి వెదలాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య బృందం చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిత్యం పారిశుద్ధ్య పనులలో బిజీగా ఉండే కార్మికులు తమ






ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఎలాంటి రుగ్మతలు దరిచేరకుండా చూసుకోవాలని అన్నారు. నిత్యం వ్యర్థ పదార్థాలను తొలగించే కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకోని పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం వైద్యులు కార్మికులు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్,డాక్టర్ మహేందర్,మంజు,చౌదరి,స్టాఫ్ నర్స్ ప్రభాకర్,ల్యాబ్ టెక్నీషియన్ వెంకటాచారి తో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ మల్లికార్జున్ ఫ్రీడమ్ ఫైటర్ల డే లో భాగముగా సిబ్బందితో కలిసి స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద స్వచ్ఛ సర్వేక్షన్ నిర్వహించారు.

# ఫ్యాషన్ డిజైనింగ్‌తో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

## నాబార్డు జీఎం ఉషా



చిగురుమామిడి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): అడ్వాన్స్డ్ ఫ్యాషన్ డిజైనింగ్ తో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని నాబార్డ్ జనరల్ మేనేజర్ ఉషా పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలోని నాబార్డ్ ద్వారా అడ్వాన్స్డ్ ఫ్యాషన్ డిజైనింగ్ ట్రైనింగ్ సెంటర్ ను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక తోడ్పాటు అందించడానికి నాబార్డ్ ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. ఈ డెమో ఎడిట్ ద్వారా మహిళలు కుట్టిన వస్తువులను మార్కెటింగ్ చేసుకొని ఆర్థిక స్వావలంబన చేకూరాలని తెలియజేశారు. ఎఫ్ఎస్పీఎఫ్ ఫార్మ్ సెక్టార్ ప్రమోషనల్ ఫండ్ ద్వారా మునగ సాగు చేస్తున్న రైతులను వారికి ఇన్‌పుట్స్ వేప నూనె, మల్చింగ్ షీట్స్ ను అందజేసినట్లు తెలిపారు. వీరితోపాటు ఫిషరీస్ ఎఫ్ఈఓ కు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ను అందజేసినట్లు చెప్పారు.ఫిషరీ సెక్యూర్ కు మార్కెటింగ్ చేసుకోవడానికి మొబైల్ వాహనాన్ని కూడా నాబార్డ్ ద్వారా సపోర్ట్ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నబాడు క్లస్టర్ ఆఫీస్ ఏజీఎంలు ఎస్ జయప్రకాష్, పి మనోహర్ రెడ్డి వీరితోపాటు జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్, జన వికాస ప్రతినిధులు రాజు మనిషా,ఎస్ ఎస్ జి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు,మునగ సాగు చేసే రైతులు వీరితోపాటు ఫిషరీ సేఫ్టీవో చైర్మన్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ కార్యాలయంలో..
## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను టిఎస్ఎన్పీడిసిఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఇ వడ్లకొండ గంగాధర్ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఇలు విజేందర్ రెడ్డి, జె.రాజం, ఎం.తిరుపతి, ఎస్ఎవో రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## మహాగణపతి వద్ద కార్మిక సంఘాల నాయకులు పూజలు



మందమర్రి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): పట్టణంలోని మార్కెట్ సెంటర్ లో ప్రభుత్వ విప్పు బాల్క సుమన్ సహకారంతో ఏర్పాటు చేసిన మహా గణపతి విగ్రహ మండపం వద్ద ఏఐటీయూసీ. టీబీజీకేఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. విఘ్నాలు తొలగిపోయి విజయాల చేకూరాలని కోరుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోటీబీజీకేస్ నాయకులు తాళ్లపల్లి సారయ్య పెండ్రి రాజయ్య, ఏఐటీయూసీ నాయకులు కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవిఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు

వీణవంక-సెప్టెంబర్ 27(మనం న్యూస్): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో వినాయకమంటపం వద్ద బుధవారం విద్యార్థినాయకుడు దూలం సురేష్‌గౌడ్ గణేష్ గణనాధుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గణనాధుడి దయతో ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, గణనాధుని నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హరీష్, అఖిల్, బిట్టు,రాజు,రాజేష్, పవన్, సన్ని, భక్తులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌యుఐ మండల అధ్యక్షునిగా అజయ్ నియామకం



వీణవంక-సెప్టెంబర్ 27(మనం న్యూస్): మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన కాటిపెల్లి అజయ్‌ను ఎన్‌ఎస్‌యుఐ మండల అధ్యక్షునిగా ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి బల్మూరి వెంకట్ నియమించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియమించినందుకు బల్మూరి వెంకట్ కు ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేస్తూ రాబోయే కాలంలో విద్యార్థుల పక్షాన ఉంటూ వారి సమస్యలపై పోరాడుతూ వారికి అండగా ఉంటానని తెలిపారు. నా నియామకానికి సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్యాంసుందర్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు కర్రభగవాన్‌రెడ్డి, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అనిల్, ఉపాధ్యక్షుడు ఇమ్రాన్, నియోజకవర్గ అధ్యక్షుడు హనుమాన్ ప్రసాద్, వివిధ గ్రామాల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు,ఎన్‌ఎస్‌యుఐ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాలరాజు మృతి సిపిఐకి తీరని లోటు

### సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి



కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):సిపిఐ సీనియర్ నాయకులు, రిటైర్డ్ ఆర్టీసీ టిఐ బండిపెల్లి బాలరాజు అకాల మరణం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. బుధవారం తెల్లవారు జామున బాలరాజు మృతి చెందడంతో ఆయన స్వగ్రామమైన బెజ్జంకి మండలం పాపన్నపల్లికి వెళ్లిన వెంకటస్వామి మృతదేహంపై సిపిఐ జెండా కప్పి నివాళ్లు అర్పించారు. అనంతరం జరిగిన శవయాత్రలో పాల్గొని పాడే మోసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, గూడెం లక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు, బోయిని తిరుపతి, బూడిద సదాశివ, న్యాలపట్ల రాజు, జిల్లా బార్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి నాగరాజు, వివిధ పార్టీల నాయకులు గూడెల్లి తిరుపతి, మహేందర్ రెడ్డి, సొల్లు అజయ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన

# మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ

## కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్‌తో బాపూజీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో జన్మించారని, తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాలలో పాలు పంచుకోవడంతో పాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు. న్యాయవాదిగా తన సేవలను బలహీన వర్గాల ప్రజల కోసం అందించారని, శాసనసభ్యునిగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ గా ఎనలేని సేవలు అందించాలని, చేనేత కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించాలని, 1969లో తెలంగాణ ఉద్యమంలో భాగంగా తన మంత్రి పదవిని త్యాగం చేశారని, 2009-12 వరకు సాగిన తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. మహనీయులు చూపిన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడుస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. జిల్లా కేంద్రంలో ఆచార్య



కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం, ఆత్మగౌరవ భవనం ఏర్పాటు కొరకు ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన బి. సి. బంధు పథకం మొదటి విడతలో లబ్ధిదారులకు అందించడం జరిగిందని, దశలవారీగా అర్హత గల అభ్యర్థులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్, అధ్యక్షులు గాదాసు బాపు, వివిధ వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తండ్రికి దహన సంస్కారాలు నిర్వహించిన కూతురు



కరీంనగర్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): కూతురే కన్న కొడు కై తండ్రి కి దహనసంస్కారాలు నిర్వహించిన సంఘటన పలువురిని కలచి వేసింది. కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శేడు గ్రామానికి చెందిన మడ్డి కొండయ్య (45) బుధవారం తెల్లవారుజాము న గుండె పోటుతో మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుళ్లు అర్చన, అఖిల ఉన్నారు. మృతునికి కొడుకులు లేకపోవడంతో పెద్ద కూతురే అంత్యక్రియలు నిర్వహించింది. ఇద్దరు కూతుర్లు వివాహానికి ఎదిగిన సమయంలో పెద్ద దిక్కు అయినా తండ్రి మరణించడంతో కుటుంబ సభ్యుల రోదనాలు మిన్నంటాయి. మడ్డి కొండయ్యకు మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఉండడంతో గుండెపోటు రావడానికి కారణం కావచ్చని పలువురు పేర్కొన్నారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రైతు ఆదాయ పెంపే కిసాన్ గ్రామీణ మేళా లక్ష్యం

## కిసాన్ జాగరణ అధ్యక్షులు సుగుణాకర్ రావు

కరీంనగర్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): రైతు ఆదాయ పెంపు లక్ష్యంగా కిసాన్ గ్రామీణ మేళాలు నిర్వహిస్తోన్నట్లు కిసాన్ జాగరణ అధ్యక్షులు పొల్సాని సుగుణాకర్ రావు తెలిపారు. దేశ జనాభాలో 70 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని, అందులో 50 శాతానికి పైగా వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నారని తెలిపారు. వారి ఆదాయం పెరిగితేనే, దేశం సమగ్రాభివృద్ధి సాధిస్తోందన్నా రు. బుధవారం ఆయన నగరంలో విలేకర్లతో మాట్లాడుతూ అక్టోబర్ 9,10,11 తేదీల్లో కరీంనగర్ లోని పద్మనాయక కళ్యాణ మండపం ఆవరణలో నిర్వహిస్తున్న కిసాన్ గ్రామీణ మేళలో రైతుల ఆర్థిక అభివృద్ధికై అధిక పంట పండే విత్తనాలు ఆధునిక వ్యవసాయ యంత్రాలు పరికరాలు నిష్ణాతులతో కొత్త కొత్త పద్ధతుల లాంటి అనేక కొత్త విషయాలు ఈ మేళా ద్వారా రైతులకు తెలపనున్నట్లు వివరించారు. సంప్రదాయ పంటలతో పాటుగా పాడి, చేపల పెంపకం, గొర్రెల పెంపకం లాంటి కొత్త పద్ధతులతో రైతులు అధిక లాభాలు పొందే అవకాశం ఉందని ఇలాంటి అనేక విషయాలపై నిష్ణాతులతో అవగాహన సమావేశలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. మహిళా స్వశక్తి గ్రూపుల ఉత్పత్తులను మార్కెట్ ఏజెన్సీలతో సంధానం చేసే ప్రక్రియ కూడా చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా కిసాన్ గ్రామీణ మేళా పోస్టర్, కరపత్రాన్ని సుగుణాకర్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కన్నబోయిన ఓదెలు, గడ్డం నాగరాజు, బేతి మహేందర్ రెడ్డి, ఆనంద్, బ్రహ్మం , మొలుగూరి కిషోర్, కామారపు నరహరి, జితేందర్, శ్రీనివాస్, ప్రదీప్, జే డి భగవాన్, తిరుపతి, రమేష్, శ్రీరాములు, మోహన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



చిగురుమామిడి, సెప్టెంబర్ 27 ( మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టు మల్ల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, నాయకులు నరేంద్ర సింగ్ ఠాగూర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, నాయకులు బిక్షపతి, కవ్వంపల్లి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితాను స్పష్టంగా రూపొందించాలి

## ఓటరు జాబితా పరిశీలకులు అహ్మద్ నదీమ్

మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని కార్మిక శాఖ కమిషనర్, ఓటరు జాబితా పరిశీలకులు అహ్మద్ నదీమ్ సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు బి . రాహుల్, సబావత్ మోతిలాల్ లతో కలిసి జూలై 15 నుండి సెప్టెంబర్ 20వ తేదీ వరకు ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా నదీమ్ మాట్లాడుతూ దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిష్కరించాలన్నారు. నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణల కొరకు అందిన దరఖాస్తులు, ఫిర్యాదులు, అభ్యంతరాలను ఈనెల 28వ తేదీన పరిష్కరించి అక్టోబర్ 1వ తేదీన తుది ప్రచురణ కొరకు భారత ఎన్నికల సంఘం




అనుమతి పొందాలని, అక్టోబర్ 4వ తేదీన తుది జాబితా ప్రచురించాలని తెలిపారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ లను జాబితాలో ప్రత్యేక మార్కింగ్ ద్వారా గుర్తించాలని, పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎపిక్ కార్డుల ప్రింటింగ్, కాల్ సెంటర్ 1950 నిర్వహణపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి జాడి రాజేశ్వర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు, చెన్నూర్ రిటర్నింగ్ అధికారి దత్తు, ఎన్నికల తహసిల్దార్లు సునీల్ దేశ్ పాండే, శ్రీనివాస్, చెన్నూర్, మంచిర్యాల, బెల్లంపల్లి తహసిల్దార్లు, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల నుంచి తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



చిగురుమామిడి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): మండల బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యములో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ బాపూజీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. 1947లో నిజాం నవాబుపై బాంబు దాడి కేసులో పోలీసులకు దొరక్కుండా పారిపోయారు. తన నివాసమైన జల దృశ్యంను టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి అప్పగించి మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదని, 1969 తొలి తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా తన మంత్రి పదవిని త్యజించారన్నారు. రాజీవ్ గాంధీ బీసీ మండల కమిషన్ నివేదికకు వ్యతిరేకంగా వ్యవహరించిన తీరుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీకి కూడా రాజీనామా చేశారని గుర్తు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో అక్రమ కేసుల పాలైన ఎందరో ఉద్యమకారుల తరపున న్యాయవాద వృత్తితో న్యాయం చేశారని, చాకలి ఐలమ్మపై పెట్టిన అక్రమ కేసును గెలిపించిన ఘనత బాపూజీదేనన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, అత్యధిక జనాభా ఉన్న బీసీల సామాజిక న్యాయం కోసం బీసీ వెల్ఫేర్ ఫౌండేషన్ ఏర్పాటుచేసి 25 లక్షల మూలధనాన్ని అందించారని రవీందర్ తెలిపారు. భారత స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాటం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఈ మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి, సామాజిక న్యాయం కోసం బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమములో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు శ్రీ రామోజీ రాజకుమార్ ప్రధాన కార్యదర్శి పెనుకుల తిరుపతి, మండల కార్యదర్శి నిలిగొండ దశరథం, ఉల్లేంగుల పాపయ్య, నిలిగొండ కిషన్, బాల కొమురయ్య, బొల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో మోగిన ఎన్నికల నగారా...

### షెడ్యూల్ విడుదల

మంచిర్యాల, సెప్టెంబర్ 27 (మనం న్యూస్ ): సింగరేణిలో ఎన్నికల నగారా మోగింది. హైదరాబాద్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం సింగరేణిలోని గుర్తింపు సంఘాలతో జరిగిన చర్చల్లో గుర్తింపు సంఘం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, డిప్యూటీ ఆర్ఎల్సి డి.శ్రీనివాసులు ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎన్నికలు జరిగే తేదీలతో షెడ్యూల్ విడుదల చేశారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో పాల్గొనడానికి రెండు సంఘాలు మినహా మిగతా 12 సంఘాలు వాయిదాకు మొగ్గు చూపాయి. అయితే సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల తేదీలను ఖరారు చేసిన రిటర్నింగ్ ఆఫీసర్ ఈ విషయాన్ని ప్రభుత్వానికి నివేదించనున్నారు. ప్రస్తుతం విడుదల చేసిన ఎన్నిక షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి. అక్టోబర్ 28న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటలవరకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నెల30న ఓటర్ల లిస్టులను అన్ని సంఘాలకు అందజేయనున్నారు. అక్టోబర్ 3న ఓటరు లిస్టు లపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే రిటర్నింగ్ ఆఫీసర్ కు చెప్పవచ్చు. సంఘాలు లేవనెత్తిన అభ్యంతరాలపై 4న రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయాన్ని ప్రకటిస్తారు. ఐదవ తేదీన ఫైనల్ ఓటర్ లిస్టు డిస్ప్లే చేయనున్నారు. అక్టోబర్ 6 న ఉదయం 10 గంటల నుంచి హైదరాబాద్ లోని డిప్యూటీ ఆర్ఎల్సి కార్యాలయంలో నామినేషన్లను స్వీకరించను న్నారు. 7వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు సమర్పించే అవకాశం కల్పించారు. అనంతరం 9వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, పదవ తేదీన స్క్రూటినీ, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పోటీలో ఉన్న సంఘాల చివరి జాబితాను ప్రకటిస్తారు. ఎన్నికలు జరిగిన 28వ తేదీనే సాయంత్రం 7 నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 27(మనం న్యూస్ ): కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌక్ వద్ద జయంతి ఉత్సవాలను నిర్వహించి బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు వేముల రాజగురువయ్య మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మూడు తరాలకు చెందిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఆయన యువకుడిగా ఉన్నప్పుడు స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారితో పోరాటం చేశారన్నారు. తర్వాత నిజాం రజాకార్లతో పోరాటం చేసి తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకుడుగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఆదర్శంగా నిలిచారన్నారు. తెలంగాణ సాధన కొరకు తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మహనుభావుడు బాపూజీ అని గుర్తు చేశారు. మలి దశ ఉద్యమ సమయంలోను తెలంగాణ సాధన కోసం త్యాగం చేసిన ఘనత బాపూజీది అని వివరించారు. తనకంటూ ఏమి మిగిల్చు కోలేదని, ఉద్యమ





సమయంలో 97 ఏళ్ల వయసులో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గజ గజ వణికే చలిలో నిరాహార దీక్ష చేసి తెలంగాణ వాదం దేశమంతా వ్యాపించేలా చేసిన వ్యక్తి బాపూజీ అని, అంత గొప్ప నాయకుడి చరిత్ర కనుమరుగు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన జీవితాన్ని భవిష్యత్ తరాలకు తెలిసేలా పాఠ్య పుస్తకాలలో పొందుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పద్మశాలిల్లో ఆణిముత్యాలు అయిన పిల్లలను సన్మానించారు.పెన్సిల్ ఆర్టిస్టైన కోమకుల సందీప్, ఈఈఈ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన నల్ల కావ్య శ్రీ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సన్మానం చేశారు.అదే విధంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్, మేనేజర్ శ్రీహరి,పట్టణ అధ్యక్షులు బైరి సత్యనారాయణ, సంఘ నాయకులు పెరగాని శంకర్,నడిమెట్ల రాజన్న, కట్ల చంద్రయ్య, పోతు మహేష్, బొప్ప కిషన్,వేముల మధు, కోమాకుల రవి, కట్ల శంకర్, జంజిరాల కాంతయ్య, వేముల చందు,హనుమండ్ల శంకర్ పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ అభిమతం

### ఎమ్మెల్యే దివాకర్ రావు

లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): రైతు సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ అభిమతమని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని వెంకట్రావు పేట్ లో జెండా వెంకటాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన గోదామును స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందన్నారు. రైతులు పండించిన పంటలు నిల్వ చేయడానికి డీసీఎ మ్మెస్ ఆధ్వర్యంలో పలు గోదాముల నిర్మాణానికి చర్యలు చేపట్టిందన్నారు. దీనిలో భాగంగానే నేడు వెంకట్రావు పేట్ రూ.30 లక్షలతో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదామును నిర్మించారని వివరించారు. రైతులు బంధు, రైతు భీమా, రైతుల వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించి నేడు దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు.రైతులకు సీఎం కేసీఆర్ రాబోయే రోజుల్లో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్ కు అండగా ఉండి మరోసారి కేసీఆర్ ను సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. అంతేకాకుండా కొందరు ప్రతిపక్ష నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దీనిని ప్రజలు గమనించాలని కోరారు. మాది రైతు ప్రభు



త్వం, రైతులతో పాటు అన్ని వర్గాల వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగయ్య, మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్,సంఘం డైరెక్టర్స్, మాజీ డీసీఎమ్మెస్, ఎంపీటీసీ లు, వ్యవసాయాధికారి ప్రభాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా చైర్మన్ హామీతో మూడు రోజుల సమ్మె వాయిదా

మంచిర్యాల, సెప్టెంబర్ 27 (మనం న్యూస్ ): బొగ్గుగని కార్మికుల వేతనాల 11 వ వేతన ఒప్పందం డి.పి.ఈ .మార్గదర్శకాలకు భిన్నంగా ఒప్పందం జరిగిందని కోల్ ఇండియా అధికారుల సంఘం తప్పుపట్టి, జబల్పూర్ హై కోర్ట్ లో కేసు వేసి అడ్డుకునే ప్రయత్నాన్ని నిరసిస్తూ జాతీయ సంఘాలైన సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టియుసి, బిఎంఎస్, హెచ్ఎంఎస్లు ఏకమై దేశ వ్యాప్త బొగ్గు గనుల్లో అక్టోబర్ 5,6,7 తేదీల్లో మూడు రోజుల సమ్మెను వాయిదా వేసుకున్నాయి.

బుధవారం న్యూఢిల్లీలో కోల్ ఇండియా లిమిటెడ్ యాజమాన్యం, జాతీయ సంఘాల నాయకుల మధ్య చర్చలు జరిగాయి. బొగ్గు గని కార్మికుల 11 వ వేతన ఒప్పందానికి సంబంధించి భారత ప్రభుత్వం నుండి అనుమతి పొందేందుకు తాను అన్ని విధాలా కృషి చేస్తానని, అంతేకాకుండా యాజమాన్యంకు కూడా హైకోర్టులో తమ వైఖరిని గట్టిగానే తెలియజేస్తామని సిఐఎల్ చైర్మన్ పిఎం ప్రసాద్ హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటామని చైర్మన్ చెప్పినట్లు సమాచారం. కోల్ ఇండియా చైర్మన్ హామీ మేరకు మూడు రోజుల సమ్మె వాయిదా వేస్తూ అన్ని జాతీయ కార్మిక సంఘాలు నిర్ణయించినట్లు సిఐటియు నాయకు తెలిపారు. యాజమాన్యం నుంచి హామీ లభించడంతో అక్టోబర్ 5, 6, 7 తేదీల్లో చేపట్టనున్న సమ్మెను వాయిదా వేయాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయని, ఈ లోగా సీఐఎల్ యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకోలేకపోతే అక్టోబర్ 12 నుంచి మూడు రోజుల పాటు సమ్మె తప్పదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావు తెలిపారు. ఇదిలా ఉండగా కోల్ ఇండియా అధికారుల సంఘం తీరును నిరసిస్తూ దేశవ్యాప్త బొగ్గు గనుల్లో 3 రోజుల సమ్మె పిలుపుపై దాంతో దిగి వచ్చిన కోల్ ఇండియా యాజమాన్యం బుధవారం న్యూఢిల్లీ లో అన్ని జాతీయ సంఘాలతో కోల్ ఇండియా చైర్మన్ అధ్యక్షతన ఏర్పాటు చేస్తే అన్ని జాతీయ సంఘాల నాయకులు కే.లక్ష్మారెడ్డి (బి.ఎం.ఎస్.), నాథులాల్ పాండే ( ఎచ్ .ఎం.ఎస్.),రామేంద్ర కుమార్ (ఏ.ఐ.టి.యు.సి), డి.డి.రామానాధం (సి.ఐ.టి.యు),కుమార్ జై మంగళ్ (ఐ.ఎన్.టి.యు.సి) లు పాల్గొన్నారు .









## కరీంనగర్ జిల్లా కేంద్రంలో

# గణేష్ శోభాయాత్ర, నిమజ్జనోత్సవ దృశ్యాలు




































మనం
నిజామాబాద్
కామారెడ్డి

# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి వేముల






భీంగల్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్)ః కమ్మర్ పల్లి మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి పురస్కరించుకుని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాపూజీ విగ్రహాన్ని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన ముక్కు సూటి వ్యక్తిత్వం గల మనిషని, ఆయన ఏ విషయమైనా సూటిగా, స్పష్టంగా చెప్పేవారని మంత్రి నాటి జ్ఞాపకాలు నేమరేసుకున్నారు. కేసిఆర్‌తో తెలంగాణ ఉద్యమంతో బాపూజీ ది విడదీయరాని బంధమని తెలిపారు. హైదరాబాద్ లో టిఆర్ఎస్ ఆఫీస్ కోసం కిరాయికి కూడా ఎవరు ఇల్లు ఇవ్వలేనీ రోజులని ఎవరూ కిరాయికి ఇవ్వొద్దని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. కానీ కొండా లక్ష్మణ్ బాపూజీ తనకు కేటాయించిన ఇంటిని తెలంగాణ రాష్ట్ర సమితి కోసం ఇచ్చారని, నాటి ఆంధ్ర పాలకులను ఎదురించి మలిదశ ఉద్యమానికి నీడనిచ్చిన ధీశాలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.



## ఎమ్మెల్సీ కవితను కలిసిన ఎన్నారై బృందం

నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్)ః ఎమ్మెల్సీ కవిత తో బీఆరెస్ ఎన్నారైల బృందం భేటీ అయింది. మహేష్ బిగాలా ఆధ్వర్యంలో బుధవారం వివిధ దేశాల ఎన్నారైలు అమెరికా నుంచి మహేష్ తన్నీరు (బీఆరెస్ యూఎస్ఏ అడ్వైసోరీ చైర్) , చందు తల్లా (బీఆరెస్ యూఎస్ఏ కన్వీనర్), హరీష్ రెడ్డి సురేష్ ఎమ్మెల్సీ కవిత ని కలిసి అభినందించారు. అలాగే వివిధ అంశాలపై వారు చర్చించారు. ఎన్నారైలు మాట్లాడుతూ మూడు దశాబ్దాల నుంచి పెండింగ్లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అలుపెరగని పోరాటం చేశారని, దాని ఫలితంగానే పార్లమెంట్లో బిల్లును ప్రవేశపెట్టారని , ఈ బిల్లు ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలవుతాయని చెప్పారు. మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేసిన ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పార్లమెంటు, అసెంబ్లీ చట్టసభల్లో 33 శాతం ఓబీసీలకు, 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు అమలయ్యేలా పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించేలా చర్యలు చేపట్టాలని అదే పోరాట పటిమతో ముందుకు వెళ్లాలన్నారు. రాబోయే ఎన్నికలలో అమెరికాలో ఎన్నారైలందరు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా బీఆరెస్ చేస్తున్న సంక్షేమ పథకాల్ని ప్రజలలోకి తీసుకెళ్తామని అలాగే ఎన్నారైల తరపున ఎన్నికల ప్రచార ప్రణాలికను సిద్ధం చేసారని అన్నారు. వివిధ దేశాల ఎన్నారైలు ప్రత్యక్షంగా ఎన్నికల ప్రచారములో పాల్గొంటారని అలాగే సోషల్ మీడియా క్యాంపెయినింగ్ అండ్ టెలీఫోనిక్ కాంపెయిన్ లతో ప్రజల్లోకి బీఆరెస్ పథకాలను తీసుకెళ్తామన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

ఆర్మూర్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్)ః కొండా లక్ష్మణ్ బాపూజీ 108 వ జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాపూజీ విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి వైస్ ప్రెసిడెంట్ తాహేర్ బిన్ హందన్, ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, నాయకులు విట్టం జీవన్,సాయిబాబ గౌడ్, గొర్త రాజేందర్, మీర్ మాజీద్, మందుల పోశెట్టి, జిమ్మి రవి, ఫయీమ్, పెద్ద పోశెట్టి, మెహబూబ్, పాషా, అఖిల్, భావేశ, రాజక్ తదితరులు పాల్గొన్నారు.



## మూడో రోజుకు చేరిన ఆశ వర్కర్ల సమ్మె



భీంగల్, సెప్టెంబర్ 27 (మనం న్యూస్)ః తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి వద్ద ఆశా వర్కర్లు నిర్వహిస్తోన్న సమ్మె బుధవారంతో మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండలంలోని ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున తరలి వచ్చి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశావర్కర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయ బద్ధమైన తమ కోర్కెలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు హెచ్చరించారు.